'పటువర్తి'

*భర్త డబ్బుతో, భర్తకు కిట్టని పనిచేయడానికి అంగీకరించ లేక పోయిన అభిమానవతి, మనోవర్తి కోరుతుందా? భర్తృ తిరస్కృతు రాలనిపించుకో గలదా? కాని, భర్తే కోరుకొన్ననాడు...*


---


# చినికి చినికి...


**చినికి** చినికి గాలివాన ప్రారంభమైంది.

వానగాలి రంయ్‌మంటూ కిటికీ తలుపులను ప్రహరిస్తూంది. ఆకాశం కారు మబ్బులతో అలుముకుపోయి ప్రకృతిని విషాదభరితం చేస్తూంది.

రోడ్డుమీద చిన్న చిన్న నీటి ప్రవాహాలు







# చినికి చినికి...

కలిసి పిల్ల కాలవలోకి పరుగిడు తున్నాయి. చూరు నుంచి కారే నీటిధారలు వెండి జలతారు తీవల సముచ్చయంలా ఉంది. అంత వర్షంలోనూ కొందరు నడిచిపోతున్నారు వేగంగా. రాను రాను మానవుడు యంత్రంలా తయారై పోతున్నాడు. ప్రకృతి బీభత్స ప్రవృత్తి కూడ అతన్ని భయ పెట్ట లేదు. గ్రహాంతరాలకు స్పుత్నిక్‌లా ఎంత వేగంతో దూసుకు పోతున్నాడో నిత్యజీవితంలోనూ అంతే! కాని, గోరంతలు కొండంతలు చేసు కుంటూ డెందుకు?

జలతా చాటున రాకుమారిలా కూర్చున్న శశికళ 'సృష్టి వైచిత్ర్య మంతేనేమో' అనుకుంది.

"అమ్మాయ్! గోపీ ఏడే? ఇంత వర్షంలో ఎక్కడికి వెళ్లాడు వెధవాయి..." అంటూ తల్లి వచ్చేసరికి ఉలిక్కిపడింది శశికళ. భీతహరిణేక్షణయ్యె ముఖం ప్రక్కకు తిప్పుకుని కంగారు అణచుకొంది.

ఆమె మౌనంచూసి కూతురు భుజంపై చెయ్యి వేసి, "ఏమిటే, ఈ పరధ్యాన్నం? గోపీ ఏడి?" అంది తల్లి.

శేషమాంబ వైపు చూడకుండానే, "నేనే పంపించాను" అంది శశి.

"అదే. ఎక్కడికా అని..."

"ఉత్తరం పోస్టు చేయటానికి.."

అప్రయత్నంగా శశి ముందున్న డ్రాయరు పైన సర్టిఫికెట్ల వైపుచూసింది శేషమాంబ. ముఖం వివర్ణమైంది. "అయితే, నీవు పట్టిన పట్టు విడవనేమిటే? ఇప్పటి కింత చేసింది చాలక ఉద్యోగం కూడ చెయ్యదలచుకున్నా నన్న మాట! తండ్రికే చీమ కుట్టనట్లుంటే ఇక నీ సంసారం బాగు చెయ్యగలరారెవరు? ఏదైనా అంటే నా నోరు బయట పడుతుంది కాని గోరంతలు కొండంతలు చేసుకొని సంసారాన్ని కూలద్రోసుకొని నువ్వు చెయ్యగలిగిం దేముంది? దీన్ని లోకం హర్షించదు శశీ! ఇప్పటికే నలుగురూ నానా మాటలూ అంటున్నారు.ఇక ఉద్యోగం చేస్తే పరువు వీధిన పడ్డట్టే! సంపాదించిన విజ్ఞానం దుర్వినియోగం చేసుకుంటున్నావని తల్లిగా నేను చెప్పగలను కాని ఆలోచించి మంచి నిర్ణయం చేసుకోగల శక్తి నీకుంది. వెయ్యేళ్లకీ, మీ భార్యాభర్తలు కలుసుకోవాలని, పది కాలాలపాటు సుఖంగా జీవించాలనే నా కోరిక..." అంటూ గద్గద కంఠంతో అక్కడి నుంచి వెళ్లిపోయింది శేషమాంబ, ఆ పైన మాట్లాడలేక.

తల్లి వెళ్లిన వైపే చూసిన శశి కువలయ నయనాలు తుషార బిందువులను నింపుకున్నాయి. దుఃఖం ముంచుకొచ్చి మంచంపై బోర్లగిల పడుకొని వెక్కివెక్కి ఏడ్చింది. ఆమె మనః ప్రవృత్తికి నమూనాలా ఉంది బయట ప్రకృతి!

ఆవేదన అధికమైనప్పుడు ఆలోచన పన్నగిల్లుతుంది. మనోవేగం ముందు ఏదీ సాటిరాదు. కాని ఒక్కోసారి అది విపరీత పరిణామాలకు దారి తీస్తుంది కూడా.

అవమానంతో భర్తను వదిలి వచ్చినందుకు కాదు శశికళ ఏడ్వటం. మగవాళ్ల పంతంముందు ఆడదాని అవమానానికి లేశమాత్రం కూడా విలువలేదని తల్లి అన్నందు కామె ఏడ్చింది. తాను పంతంకొద్దీ రామాన్ని వదిలి వచ్చేసిందేకాని, తర్వాత అతన్ని జయించ గలుగుతానో లేదో నన్న భయము, జరిగినదానికి తన వ్యక్తిత్వాన్ని నిల బెట్టుకోవాలన్న ఆరాటన—వీటి మధ్య నలిగి చిక్కి శల్యమైంది.

బయట వర్షం తగ్గినా ఈదురుగాలి తీవ్రంగా వీస్తూనే ఉంది!

'మీ ఆయనతో అసలు తగవెందుకొచ్చింది' అని ఏ రమణి వంటి స్నేహితురాలయినా అడిగితే తానేం సమాధానం చెప్పగలదు? తాను పుట్టింటికి వచ్చిన విషయం ఇంకా చాల మందికి తెలియదు. లేకపోతే స్నేహితులంతా ఈపాటికి తనపై దండయాత్ర చేసేవాళ్లు. ఇంతకూ తమ భార్యాభర్తల తగవు ఎవరైనా వింటే నవ్విపోతారేమో! ఎందుకో అంత బాధలో కూడ నన్నగా నవ్వుకుంది శశికళ.

అసలు జరిగింది వింటే ఎవరికైనా నవ్వు వస్తుంది...

రామానికి శశి కాఫీ త్రాగుతుందనే విషయం పెళ్లి అయ్యాక కానీ తెలియలేదు. తనకది ఇష్టం లేదని, ఆ అలవాటు మానెయ్యమని క్రొత్తగా సంసారం పెట్టిన నాడు శశితో చెప్పాడు. క్రమంగా తగ్గించేస్తానని మాట యిచ్చిందేకాని, ఒక్క పూటయినా త్రాగకుండా ఉండలేకపోతూంది శశి.

వృథాశ్రమని రామం పిసివారిగా ఉంటున్నాడని కొంద రనుకోకపోలేదు. అనారోగ్య కరమైన కాఫీ మానేసి పాలు త్రాగమన్నాడు.

జిల్లాకోర్టు వాయిదాల్లాగా దీనికి వాయిదా వేస్తూనే ఉంది శశి. కాని, హఠాత్తుగా ఒక రోజున రామం మిత్రుడు భాస్కర్ రావటంతో అసలు గొడవ ప్రారంభమైంది.

శశికళ వంటింట్లో ఉండగా మిత్రుల సంభాషణలోకి శశికళ కాఫీ విషయం కూడ వచ్చింది. రామం స్నేహంచేసి కాఫీ దురలవాటు మానిన వాళ్లల్లో మొదటి వాడు భాస్కర్. అది తెలిసి మిత్రులు ఇద్దరికీ శశి పాలు ఇచ్చినప్పుడే అసలీ కాఫీ దుమారం ప్రారంభమైంది.

"ఏరా రామం! పెళ్లికి ముందు భార్యామణి చేత కాఫీ మాన్పించేస్తానన్నావు. సాధించావా?" అని అడిగాడు భాస్కర్.

"చాలావరకు తగ్గించేసిందిరా!"

"ఏమో! నువ్వింట్లో లేనప్పుడు ఆమె త్రాగటంలేదని నమ్మక మేమిటి?" భాస్కర్ మాటలకు లోపల శశికళ, అక్కడే ఉన్న రామం గతుక్కుమన్నారు. శశికళకు ఎక్కడలేని కోపం వచ్చింది భాస్కర్‌పై.

"అయినా, ఆమె క్రమంగా కాఫీ మానేస్తుందని నాకు నమ్మక ముంది. ఇంకో రెండు నెలలు పోయాక మళ్లీ రా. అప్పుడు నువ్వేచూస్తావుగా?"

"సరే!"

దానితో నఖశిఖపర్యంతం కోపంతో వణికిపోయింది శశికళ. కలహాంతరితయై కోప గృహంలో చేరబోయేదేగాని రామంపై ప్రేమ కొద్దీ విగ్రహించుకుంది.

మరునాడు భాస్కర్ వెళ్లిపోయాక వంటింట్లోకి చేరిన రామం, శశి కాఫీ కుంపటి విసరటం చూశాడు. "శశి! కాఫీ త్రాగటం మానేస్తానని ఎప్పటికప్పుడు వాయిదా వేస్తున్నావు. పది రోజులు గడువిచ్చాను. ఆ తర్వాత నువ్వు త్రాగటానికి వీలు లేదు" అన్నాడు రామం సహజ ధోరణిలో బుంగమూతిపెట్టి.

ఇట్లాగన్నప్పుడు, 'యువరానర్! ఈ కేసుకు మరో వాయిదా యిప్పించాలి' అని నవ్వేది శశి గతంలో.

కాని, ఇప్పుడు కోపంతో మాట్లాడలేదామె. "మాటాడ వేలనే భామా?" ఆమె వేణీ భరం పట్టుకొని రామం తన వైపు లాక్కున్నా ఆమె కిమ్మన లేదు.

"ఏం? చెప్పింది వినపడిందా?"

"మీ భాస్కర్‌ని రెండు నెలలకి రమ్మన్నారుగా! అప్పుడు చూద్దాం లెండి" అంది విసురుగా.

"ఏమిటీ! అయితే, మా మాటలు విన్నానన్న మాట. సరే, నాకోసమైనా మానేస్తావా?"

"నాకుమాత్రం స్వాభిమానం లేదనుకున్నారా? ఎంత స్నేహితుడైతే మాత్రం నామీద తప్పితే ఇంక మాట్లాడుకోవడానికి కబుర్లు లేకపోయాయేమిటి?"

"తప్పు నీమీదుంచుకొని వాడి వాడిపోసుకుంటా వెందుకు? వాడన్నట్లు నేను లేనప్పుడు ఎన్నిసార్లు త్రాగుతున్నావో" అన్నాడు మామూలుగానే.

అవమానం, కోపం ముంచుకొచ్చి ఆమెకు కళ్లల్లో నీళ్లుగా తిరిగాయి. "ఏం. త్రాగితే త్రాగుతాను. పరాయి వాళ్ల సొమ్మేమీ తగలెయ్యటం లేదుగా?"

"అయితే, నాసొమ్ము నీకు గడ్డి పరకతో సమాన మన్నమాట!"

రామం ఎంత వేళాకోళంగా మాట్లాడినా అది చలోక్తిగా తీసుకోలేకపోయింది శశి. ఒక్క క్షణం ఆగి, "అయితే, మీ సొమ్ముతో కాఫీ త్రాగను లెండి" అంది.

రామం మనస్సు మొదటిసారిగా చివుక్కుమంది. ముఖంలో చిరునవ్వు మాయమైంది. "ఎవరి సొమ్ముతోనైనా త్రాగుతావే కాని కాఫీ మానవన్న మాట!"

అతని కంఠంలో తీవ్రత ఆమె పట్టుదలను

(తరువాయి 47 వ పేజీలో)


నారసింహ లేహ్యాం

బంగారు చేరినది. మేహము, నిర్వీర్యత, నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధిని కలిగించును.

20 తు డబ్బీ రు. 3-8-0.

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు.1-4-0; పోస్టేజి రు.1-1-0. మా క్యాటలాగు, కాలెండరు ఉచితం. పి. సి. ఏ. అండ్ కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

చాలానమ్మకమైనవి




"సులేఖ" మరియు "బ్రీఫ్‌మన్" ఫౌంటెన్‌పెన్‌లు

PENMEN'S INDUSTRIAL SERVICES

BOMBAY - 67.

చర్మశుభ్రతకు

నిక్సోడెర్మ్ (NIXODERM)ను రాసినచో మొటిమలు మాయమగును. నేటి రాత్రి నిక్సోడెర్మ్ (NIXODERM) వాడి చూచినచో చర్మము మృదువుగాను, నాజూకుగాను శుభ్రపడునని గమనించగలరు. మొటిమలు, కురుపులు, ఎర్రని మచ్చలు, దురద, తామర మొదలగువాటికి కారణభూతమగు క్రిమి జాలమును శాస్త్రోక్తముగా తయారైన నిక్సోడెర్మ్ (NIXODERM) సంహరించును. చర్మరంధ్రములలో దాగియుండు వేరువేరు క్రిమి జాలమును తొలగించని ఎడల మీ చర్మవ్యాధులు నివారింపవు. మీ మొటిమలు నిర్మూలమగా పోగొట్టి చర్మమును మృదువుగాను, నాజూకుగాను శుభ్రము చేయు నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే మీ కెమిస్టు వద్ద కొనుడి.

# చినికి చినికి...

(11వ పేజీ తరువాయి)

దృఢతరం చేసింది. "ఒకరి అసందర్భ ప్రగల్భాలకు భర్త చేతే వ్యక్తిత్వాన్ని పోగొట్టుకునేటంత అభిమానహీనురాల్ని కాను."

రామం అహం దెబ్బతింది. అంతలో శశి వాదన పెంచుతుందని. అత డనుకోలేదు. "నీ హృదయం తెలిసిన నేనే నీకింత చులకనయ్యాను. బయటవాళ్ళొక లెక్కా నీకు" అని అతడక్కడి నుంచి వెళ్ళిపోయాడు.

భాస్కర్‌ను వెనుక వేసుకొని వచ్చాడనిరామంతో అంతగా వాదించింది కాని, ఘర్షణ పెంచటం ఆమెకు ఇష్టం లేదు. కాని, అనుకోకుండా మొదలిడిన ఈ గాలివాన భార్యాభర్తల మధ్య పొరపొచ్చాలకే కారణమైంది. తత్ఫలితంగా మాటలు బందై చీటీలతో పనులు జరిగిపోతున్నాయి.

మాట అన్నందుకు అభిమానంకొద్దీ కాఫీ మానేసింది శశి. రెండురోజులెట్లాగో నిగ్రహించుకొంది కాని, మూడోనాడు తలపోటు బాధ పడలేక పక్కింటి శ్యామల కొడుకుచేత కాఫీ తెప్పించుకొని త్రాగింది. ఆ విషయం రామానికి చెప్పలేదామె. ఇంట్లో కాచుకొని త్రాగటానికి అభిమానం అడ్డు వచ్చింది.

ఆ మధ్యాహ్నం రామం ఆఫీసునుంచి ఇంటికి వస్తూనే, "శశీ!" అని గట్టిగా పిలిచాడు. మూడు రోజులుగా మాటమాత్రం కూడా లేని రామం తనను పిలవటంతో గుండె అదరగా బయటకు వచ్చింది.

అతనిముఖం జేవురించి ఉంది. "ఏమిటిది?" అంటూ మనిఆర్డర్ కూపన్ చూపించాడతను.

క్షణంలో గుర్తించి గుండెలు చిక్కబట్టుకొని, "ఏమిటో తెలియదా మీకు?" అంది తల త్రిప్పుకొని.

"శశీ!" అని రామం గట్టిగా అరిచాడు. ఆమె ఉలిక్కి పడకపోలేదు. ఆమె ముఖం తనవైపు త్రిప్పుకొని, "నీకాఫీకి డబ్బివ్వలేని అసమర్థుణ్ణను కున్నావా? అంతస్వాభిమాన మున్న దానివైతే మీ నాన్నకి వ్రాసి డబ్బు తెప్పించుకున్నావేం? నాడబ్బు పనికిరానప్పుడు నేను మాత్రమెందుకు? ఇక్కడ ఉండాలనుకునే మాటయితే ఈ రెండు వందనోట్లూ చించి పారెయ్యి. లేకపోతే, నిన్నెవరు పోషించగలరనుకుంటున్నావో అక్కడికే వెళ్ళు. నీకేకాదు, ఆ మాత్రం స్వాభిమానం నాకూ ఉంది" అని నోట్లు ఆమె మీదకు విసిరాడు.

అంతగా కోపగించటం ఆమె ఎప్పుడూ చూడకపోయినా స్వాభిమానం భయాన్ని జయించింది. "వ్యక్తిగత స్వాతంత్ర్యం లేనిచోట కూపస్థ మండూక మయ్యే సహనం నాకులేదు" అంది ఆమె విసురుగానే.

రామం నిరుత్తరుడయ్యాడు. చాలాసార్లు ప్రణయ కలహాలు వచ్చిన కొన్ని క్షణాల్లో ఏకమైపోయేవారు వారిద్దరూ. కాని, ఇప్పుడు చినికిచినికి గాలి వాన అయింది.

"సరే! నీ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోగలధైర్యం సంపాదించుకో! కాని, నీవు చేస్తున్న పని ఎంత హీనమైనదో స్వానుభవంపైనే తెలుసుకుంటావు. నీ భర్త గౌరవం నిలేసని తలంచిన నాడే రా. పశ్చాత్తాప హృదయంతో నువ్వెప్పుడు వచ్చినా నిన్ను స్వీకరించటానికి సంసిద్ధుణ్ణే. కాని, దురభిమానంతో నువ్విక్కడుండటానికి సహించను" అని రామం విసురుగా బయటకు వెళ్ళిపోయాడు.

అంతే! ఆ సాయంత్రమే బయలుదేరి వచ్చేసింది శశికళ. ఆవేశంలో వచ్చేసిందేకాని తర్వాత క్షణక్షణం ఎన్నో అవాంతరాలకు తట్టుకోవాలన్నది ఆమెకు మొదట్లో తెలిసిరాలేదు. రామం తనంతట తానే వచ్చి పిలుచుకు వెళ్ళాలనే నిశ్చయం చేసుకుంది.

ఇంటికి వచ్చిన రెండు రోజుల వరకు ఏ గడబిడా లేదు. కాని, మూడో నాడు అసలువిషయం భార్య చెవిలో వేశాడు ఆమె తండ్రి సుబ్బారావు.

"ఆ! ఎంత పని జరిగింది? ఊరికే చూడ్డానికి వచ్చిందనుకున్నాను. మొగుడితో సమానంగా దెబ్బలాడి ఎంత వరకు గెలుద్దామని దీని ఉద్దేశ్యం" అంది శేషమాంబ.

"గడ్డి వరకలా తీసిపారేస్తే దానికి మాత్రం కోపం రాదేమిటి? స్వాభిమానం కల నా కూతురు కనుక దెబ్బకు దెబ్బ తీస్తుంది" అన్నాడు సుబ్బారావు.

తల్లిదండ్రుల వాదనలు వింటూనే ఉంది ఆమె. రామం తండ్రికి ఉత్తరం వ్రాశాడని వెంటనే గ్రహించింది కాని, ఆ ఉత్తరం ఆమెకు చిక్కలేదు. తండ్రి తనవైపు మాట్లాడినందుకు కొంచెం ధైర్యం తెచ్చుకుంది. శేషమాంబకూతురు వద్ద ఆ ప్రస్తావన తీసుకు వచ్చినా శశి మౌనమే ధరించింది. తండ్రి అసలా ప్రస్తావనే తేలేదు. రోజులు క్రమంగా గడిచిపోతున్నాయి.



ఆలయానికి

చిత్రం—బి. వి. సుబ్బయ్య (పెద్దపసపుల)

తనంటే ఎవరూ గౌరవం చూపటం లేదేమోనన్న భయం ఆమె నావరించింది. పరోక్షంగా తండ్రి తన తరఫునే మాట్లాడినా తనఅవమానం విషయం తెలిసినట్లే ప్రవర్తించటంలేదాయన. తల్లి నోరువిప్పితే తననే దూషిస్తుంది. బంగారు పంజరంలోని చిలకలా అయింది శశికళ.

పట్టుదల సడలకపోవటంతో పత్రిక ప్రకటన చూసి దరఖాస్తు పెట్టింది.

గత స్మృతులన్నీ ఒక్కసారి కళ్ళముందు మెదిలాయి. జరిగింది చిన్నదే అయినా ఇప్పటికే తాను పెద్దది చేసుకుంది. కాని మాటిమాటికీ రామం మాటలు గుర్తుకు వచ్చి తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవాలన్న పట్టుదల అధికం కాసాగింది...

"అక్కయ్యా! కవరు పోస్టుచేశా" అంటూ గోపీ రసీదు చేతుల్లో పెట్టేవరకు అట్లాగే మంచంపై పడుకొని ఉండిపోయింది శశి.

వారం రోజులు గడిచిపోయాయి. ఇరువురి లోనూ పట్టుదలలు సడలలేదు. ఇదివరకొక్క రోజు వియోగంతో ఇద్దరూ పోస్టాఫీసు కంట్రాక్టుకు తీసుకొనే వారు. ఇప్పుడు ఇరవై రోజులు దాటినా ఇద్దరి మధ్యా ఒక్క ఉత్తరం ముక్క లేదు. తనకిదివరకే అన్ని విషయాలూ తెలిసినట్లు, "అమ్మాయ్! ఇదిగో ఆర్డరు వచ్చింది. నువ్వు రేపే డ్యూటీలో చేరాలి" అంటూ అప్పాయింట్మెంటు ఆర్డరు పట్టుకు వచ్చాడు సుబ్బారావు.

"ఏమిటే అమ్మాయి! ఈ ఉద్యోగం లేకపోతే నిన్ను పోషించలేమనుకున్నావా?" అని తండ్రి అని ఉంటే ఎక్కువగా ఆనందించి ఉండేది శశికళ. కాని, చెప్పక చెబుతూ ఉద్యోగంలో చేరమంటున్న తండ్రి మాటలకు నిరుత్తరురాలై యాంత్రికంగా ఆర్డరందుకొని కన్నీళ్ళతో గదిలోకి పోయింది.

గోపీ ద్వారా ఆవార్త విన్న శేషమాంబ విసురుగా వచ్చి భర్తతో వాదనకు దిగింది. "దానితో పాటు మీకూ మతిపోయిందా! అది బరితెగించి

## విజ్ఞప్తి

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురణార్థం కథలు, గేయాలు, ఫోటోలు, చిత్రాలు మున్నగునవి పంపేవారు పేరు, పూర్తి చిరునామా స్పష్టంగా వ్రాయవలసి ఉన్నది. ప్రచురణకు అంగీకరించే పక్షంలో ఆసంగతి తెలియపరచడము, ప్రచురణార్థం కాకపోతే త్రిప్పి పంపడము దుస్తరం అవుతున్న కారణంచేత ప్రత్యేకంగా ఈ విజ్ఞప్తి చేస్తున్నాము.

—ఎడిటర్

ఉద్యోగం చేస్తానంటూంటే గుట్టుగా సంసారం చేసే ఆడదాని కుండవలసిన బుద్ధిలేనా యని అని మందలించటం పోయి వంత పాడుతున్నారా?" అంది కోపంగా.

"మొగుడినెట్లా వంచుకోవాలో దానికి తెలుసు. అది రేపు ఉద్యోగంలో చేరితే అతడే కాళ్ల బేరానికి వస్తాడు. అమ్మాయేం తెలివితక్కువది కాదు. చూస్తావుగా, ఏం జరుగుతుందో?" ఆమె మాట వినిపించుకోకుండానే బయటకు వెళ్లి పోయాడు సుబ్బారావు. శశితో చెప్పిచూద్దామని ఆమె గదివైపు వచ్చిందామె. కాని, లోపల తలుపులు బిడాయించుకొని తల్లి ఎంత మొత్తు కున్నా తియ్యలేదు శశి. శేషమాంబ నిట్టూర్చి ఊరుకుంది.

చిన్నచిన్న వాటితోనే ఇంకా రామాన్ని దూరం చేసుకొంటున్నానేమో అన్న బాధ ఆమెను మరీ క్రుంగదీసింది. ఇంతకూ ఏ కాఫీ గురించి ఇంత రాద్ధాంత మయిందో ఆకాఫీని విరక్తితో వదిలి వెయ్యటమే జరిగింది. రామం మాటలు నిర్వీర్య మైన స్వాభిమానాన్ని రెచ్చగొట్టడం ఆమెకు మరపు రాలేదు. తండ్రి ప్రత్యక్ష ప్రోత్సాహంకన్న పరోక్షనిందయే తనకు ఈ బాధనుండి విముక్తి కలిగించేదేమో! ఈ గుండెలపై బరువుతీరే దెన్నటికో అనుకుంది శశికళ.

ఓటమిఅంగీకరించలేని శశికళ మరునాడే తండ్రి వెంటవెళ్లి ఉద్యోగంలోచేరింది. ఏదో తీరని వ్యధ, పరోక్షంగా ఇదే తన పరాజయమన్న బాధ ఆమెను క్రుంగదీస్తున్నాయి. రామం అన్నట్లు ఇదేనా తను వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవటం? ఇదేనా స్వాభిమాన రక్షణ? జీవితం ఏవిధంగా సంతృప్తికరంగా ఉంది! వివిధ ప్రశ్నలతో ఆమె హృదయం క్షణక్షణానికీ తూట్లుపడిపోతూంది. ఆమెలో బిగువుగా ఉన్న పట్టుదల క్రమంగా సడలిపోసాగింది.

ఒక నాడింటికి వస్తూనే "ఏమేవ్!" అని భార్యను పిలిచాడు సుబ్బారావు. అంతకు ముందే ఆఫీసునుంచి ఇంటికి వచ్చిన శశికళ గదిలో తండ్రి ఏమి చెబుతాడా అని చెవులు రిక్కించుకు కూర్చుంది.

"నీ అల్లుడికి తల బిరుసుతనం ఎక్కువైంది" అని ఊరుకున్నాడు అతను.

"నా అల్లుడే కాని మీకు కాదా? ఏం జరిగిం దేమిటి?"

"కనిపించి కూడా నాతో మాట్లాడలేదు."

"ఈ ఊళ్లోనే?" అని ఆశ్చర్యంగా అడిగిందామె.

"ఆ! సాయిబులా గడ్డం పెంచాడు. రేపే సన్యాసుల్లో కలిసేటట్లున్నాడు. బుక్కుస్టాలు వద్ద కనిపిస్తే మాట్లాడదామని వెళ్లాను. నన్ను చూడనట్లు నటించి ఎవరితోనో కలిసి మోటారు సైకిలుపై వెళ్లిపోయాడు. అటువంటి దురభి మాని నా కూతుర్ని సుఖపెడతాడని నమ్మక మేమిటి?"

శశి ఉలిక్కిపడింది.

"ఏం? మీ కూతురు మాత్రం తక్కువ తిందా? రెండాకు లెక్కువే చదివింది."

"పోనీ, అదేదో తప్పుచేస్తే నేనేమయ్యాను? నాతోచెప్పి సంసారం అతడుదిద్దుకోనక్కర్లేదూ?"

"ఆ ఉద్దేశ్యం మొదటేమైంది? కూతురి అభిమానం కాపాడాలనే కాని దాని సంసారం బాగుచేద్దామని మీ రనుకున్నారా? అత డుత్తరం వ్రాసిన వెంటనే ఎందుకు వెళ్లి సంసారం చక్క దిద్దారు కాదు? దాన్ని ఉద్యోగంలో కూడా చేర్పిం చారు. ఇప్పుడతను కనపడి కూడా మాట్లాడ లేదంటే తప్పేముంది? మంచిపనే చేశాడు. అతను కాదు దురభిమాని. మీ అబ్బాకూతుళ్లే!" తల్లిమాట లొక్కటొక్కటే గదిలో ఉన్న శశి మృదుహృదయానికి శరాఘాతాల్లా తగిలాయి.

"నోరుమూద్దూ! పెద్ద అల్లుణ్ణి వెన కేసుకొచ్చావుగాని మనోవర్తి ఇప్పుకోమని రేపే ప్లీడరు నోటీసు ఇస్తా. దాంతో అబ్బాయి గారెత్తి కాళ్ల బేరానికి వస్తాడు. చూస్తావుగా నా తడాఖా!" అన్నాడు సుబ్బారావు. ఆ భార్యా భర్తల తగవు అంతటితో ఆగిపోయినా అతని మాటలతో ఏదో షాక్ తిన్నట్లయి శశి నీరసించి పోయింది.

చేతులారా తన తండ్రే తన భర్తనుండి తనను దూరం చేస్తున్నాడేమో అనిపించిం దామెకు. నోటి చివరిదాకా వచ్చినా ఓటమి అంగీకరించినట్లవుతుందని ప్లీడరు నోటీసు ఇవ్వ వద్దని తండ్రితో చెప్పలేకపోయింది.

ఒకనాడు ఆఫీసునుంచి వస్తూ విశ్రాంతిగా పార్కులోనికి వెళ్లి కూర్చుంది శశికళ. ఇంటివద్ద అస్తమానం తల్లి సాధింపులు భరించలేక ఈ మధ్య పార్కుకు వెళ్లటం అలవాటయిందామెకు.

క్రోటన్సు ప్రక్కన పచ్చికపై ఆమెకు దగ్గరలోనే ఎవరో భార్యాభర్తలు కూర్చున్నారు.

భర్త, "ఏమోయ్! రామం..." అని ఎవరినో కేకవేయటంవిని నిరుత్తరురాలైంది శశికళ. అతడు కేకవేసిన వైపు చూస్తే ఔట్‌గేట్‌గుండా వెళ్లిపోతున్న రామం కనిపించే సరికి గుండెలు దడదడ లాడాయి. గడ్డం బాగా పెరిగి గుర్తు పట్టలేనట్లుగా ఉన్నాడు. ఆ పిలుపువిని అతడు వెనక్కు వస్తాడేమో అన్నఆశ, వస్తే తన్ను చూసి ఎట్లా ప్రవర్తిస్తాడోనన్న ఆందోళన ఆమెను ముప్పిరి గొన్నాయి.

కాని, రామం తిరిగిరాలేదు. గాఢంగా నిట్టూర్చి ఆ దంపతుల సంభాషణ వినసాగింది శశి.


"అతను వినిపించుకోకుండా పోయాడేమిటి?" అని అడిగిందామె.

"అతనికి మతి స్థిమితం ఉందా, ఏమన్నావా? రేపో మాపో సన్యాసుల్లో కలవబోతున్నట్లున్నాడు."

"ఏం?"

"ఏదో చిన్న తగవు వచ్చి భార్య కాస్తా పుట్టింట్లో కూర్చుంది. ఈ ఊరే. ఇక్కడే ఉద్యోగం చేస్తోందిట. మీ ఆడవాళ్ల చదువు లెందుకు ఉపయోగిస్తున్నాయంటే గిల్లి కజ్జా పెట్టుకొని మేమూ సబలలమే అని ఉద్యోగాలు చేయబోయి చేతులారా అవమానాలపాలు గాన


## డాక్టర్ వృత్తి చేయండి!




ఇంటిలో విరామంగా కూర్చొని ఉండేప్పుడు పోస్టల్ ట్యూషన్‌ద్వారా, హోమియోపతి చదువు కొని, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజి ద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.

వివరములకు వెంటనే వ్రాయండి:

INDIAN HOMOEOPATHIC COLLEGE
(A.W.P.) JULLUNDUR CITY

## మూలవ్యాధులకు అనాల్ తో




శ్రీవెంకటేశ ట్రేడర్సు
గోపాలరెడ్డి రోడ్డు ... విజయవాడ

## క్యాలెండర్లు

నాణ్యమైన ఫొటోఆఫ్‌సెట్ క్యాలెం డర్లకు మమ్ము సంప్రదించండి. క్యాలెం డరు బొమ్మలను క్యాలెండరు మాన్యు ఫ్యాక్చరర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక ధరలకు సప్లయి చేయుదుము.

మంచి కమీషన్‌పై పనిచేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. వ్రాయండి

ELITE CALENDAR CO.,
P.B. 1927, MADRAS-1

SWASTIK

## ప్రతి ఇంటికి కావలసిన పుస్తకాలు

జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు రూ. 3/-

యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు రూ. 3/-


సంతానము:- గర్భనిరోధానికి 60 సులభ మార్గాలు రూ. 3/-

అమ్మక రహస్యాలు:- వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు రూ. 5/-

ఉద్యోగదర్శిని:- మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందేమార్గాలు రూ. 4/-

పూర్తి సెట్టు 5 పుస్తకాలు రు. 10 మాత్రమే. వి. పి. చార్జీలు రు. 1—50 అదనం.

TAGORE VIGAYAN MANDIR (NV)
PHAPALA, ALIGARH







# చినికి చినికి...

టానికే ..."

"ఏమైనా, మిమ్మల్ని బట్టే ఉంటుంది మా ప్రవర్తన కూడా..."

"పోనీ అభిమానం కొద్దీ తగవులాడారే అనుకుందాం. ఏదో అనుభవం లేక పోట్లాడుకున్నారనుకుంటే ఆ అమ్మాయి తండ్రికైనా బుద్ధుండాలా? మనోవర్తికి క్లీడరు నోటీసు ఇప్పించాడు. కూతురు కాపరం సరిదిద్దాలని ఆ తండ్రి కుందనుకోగలవా? ఈ రామానికి దానితో చిర్రెత్తుకువచ్చింది. తనంటే ఇష్టంలేనిదానికి తన డబ్బు కావల్సి వచ్చేసరికే మగాడికైనా అభిమానం ముంచుకు వస్తుంది. దానితో విడాకులకే నోటీసు ఇస్తానని భీష్మించుక్కూర్చున్నాడు ఇతను.."

వాళ్ల మాటలు ఒక్కొక్కటే ఆమె హృదయంలో శూలాల్లా పొడుచుకున్నాయి. ఆఖరికి రామం విడాకు లివ్వడానికే సిద్ధమయ్యాడని వినేసరికి ఆమె గుండెల్లో రాయి పడింది. తనను చూసే ఆ దంపతులు మాట్లాడుతున్నారనుకుంది మొదట. కాని, తనక్కడున్న విషయమే వాళ్లకు తెలియనట్లుండటంతో ఆ మాటలు విశ్వసించింది. దుఃఖం ఆగక, అక్కడ నిలబడలేక ఇంటివైపు నడిచింది.

ఆ మరునాడే విడాకుల నోటీసు అందినట్లు సుబ్బారావు ఇంట్లో చెప్పాడు. శశికళ విని విననట్లు ఊరుకుంది. కాఫీతో మొదలైన తగవు ఇంత విపరీతానికి దారి తీస్తుందని ఆమె అనుకో లేదు. తాను రామాన్ని కించ పరిచినందుకు బాధపడుతూనే వచ్చింది. పోనీ తన తప్పు సవరించి స్వీకరించాలి కానీ, ఇంత అఘాయిత్యానికి పూనుకోవాలా? అంతటితో అతనిపై నున్న కోపం తండ్రిమీదకు ప్రసరించింది. తనకేదో ఉపకారం చేస్తున్నాననుకొని తన తండ్రే భర్తకు దూరం చేస్తున్నాడు. తనకా ఉద్దేశ్యం లేకపోయినా తండ్రి ఎదుట ఎందుకు మాట్లాడలేకపోయింది? ఓటమి అంగీకరించలేకనే.

"జీవితాంతం మనోవర్తి యిచ్చుకునే మాటయితే విడాకు లివ్వటానికి తనకేమీ అభ్యంతరం లేదని నా కూతురుచేత తిరుగు నోటీసు యిప్పిస్తాను" అని తండ్రి తల్లితో చెప్పటం వింది శశి. కూతురు స్వాభిమానం రక్షించే తండ్రి చేసే పనేనా ఇది! తన దెంత దురభిమానమో అర్థమైంది ఆమెకు. గోపీచేత కాగితాలు పంపిస్తుంటే తండ్రివద్ద ఓటమి అంగీకరించలేక సంతకాలు చేస్తూ వచ్చింది. అది ఇంతవరకూ ముంచుకు వచ్చింది. అంతకన్నా రామం దగ్గరకే వెళ్లి క్షమాభిక్ష అడగటం మేలనిపించింది.

తాను రామాన్ని విడిచి వచ్చేనాడు అతడన్న మాటలు ఆమెకు గుర్తుకు వచ్చాయి. "నువ్వు చేస్తున్న పని ఎంత హీనమైనదో నువ్విప్పు డాలో

పించుకోలేవు శశీ! స్వానుభవమే తెల్పుతుంది. నీ భర్తగౌరవం నీదేనని తలంచిన నాడే రా. పశ్చాత్తాప హృదయంతో నువ్వెప్పుడు వచ్చినా నిన్ను స్వీకరించటానికి సంసిద్ధుడనే." అతన్న మాటలు నగ్న సత్యాలు.

అతనిది అమృత హృదయం. తనను తప్పకుండా క్షమిస్తాడు. కోర్టుకెక్కి పలువురి ముందు ముద్దాయిలా నిలబడటం తనకు, భర్తకు కూడ గౌరవ భంగం. నిజంగా అతడు విడాకులే కోరితే ఏ తగాదా లేకుండా తానిచ్చివేయాలని నిశ్చయించుకుంది శశికళ. అతని హృదయాన్ని ప్రేమతో జయించాలి కాని కక్షతో కాదని ఆమెకు ఇప్పటికి అనుభవమైంది.

తండ్రికి తెలియకుండా రామాన్ని కలుసుకోవాలని ఆమె నిశ్చయించుకుంది. ఆ రోజు పార్కులో కాకతాళీయంగా కనిపించాడేకానీ మళ్లీ ఎన్నిసార్లు ప్రయత్నించినా లాభం లేకపోయింది.

క్రమంగా రోజులు గడుస్తున్నాయి. అప్పటికి రామాన్ని విడిచి మూడు నెల లయింది. అని మూడు యుగాలే అయ్యాయి ఆమెకు.

ఆ రోజే కోర్టు వాయిదా అని శశికళను సుబ్బారావు బయలుదేర తీశాడు. గోపీ కూడ వెంట వచ్చాడు. బందరులో జిల్లా కోర్టుకు దగ్గరలో ఒక క్రొత్త డాబాముందు రిక్షా ఆగింది. వాళ్లిద్దర్నీ ఒక గదిలో ఉండమని సుబ్బారావు హడావుడిగా వెళ్లిపోయాడు.

ఆ డాబాలో ఎవ్వరూ లేరు. నాలుగైదు రోజుల క్రితమే గృహప్రవేశం జరిగినట్లు మామిడాకుల తోరణాలు నవ్య కళను ప్రసాదిస్తున్నాయి.

గడియారంలో సెకన్ల ముల్లు ఒక్కొక్క అంకెను దాటుతున్న కొద్దీ శశికళ గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. తండ్రి రాకుండా రామాన్ని కలుసుకోవాలి! అదే సందర్భమనుకుంది ఆమె. వారపత్రిక తిరగవేస్తూ గోపీ గది గుమ్మంపై కూర్చున్నాడు. వాడిని చూసేసరికి ఆమెకో చక్కని ఆలోచన తట్టింది.

"గోపీ! అదిగో, జిల్లాకోర్టు ఆవరణ కనిపిస్తోంది చూశావా? లోపలకు వెళ్లి అక్కడ మీ బావ కనిపిస్తారేమో, నేను పిలుస్తున్నానని చెప్పి రారా!" అంది శశికళ గుండెలు చిక్కబట్టుకుని.

గోపీ ఏమైనా చిక్కు ప్రశ్నలు వేస్తాడేమోనని భయపడింది శశికళ. గోపీ అక్కమీద ప్రేమకొద్దీ ఎదురు ప్రశ్న వెయ్యకుండానే కోర్టువైపు పరుగు దీశాడు. తప్పకుండా రామం వస్తాడనే ఆశతో క్షణాలు లెక్కపెడుతూ నిలబడింది శశి.

పావుగంట ఒక యుగంలా గడిచింది. అల్లంత దూరాన గోపీతో కలిసి వస్తున్న రామాన్ని చూసేసరికి ఏదో తెలియని ఆవేదన, ఎట్లా మాట్లాడాలో నన్న భయం, ఏం జరుగుతుందోనన్న ఆరాటం ముప్పిరి గొనగా నిలబడలేక లోపలికివెళ్లి బెడ్డింగుపై కూలబడింది.

మరో రెండు నిమిషాలకు రామం లోపలికి వచ్చాడు. లేచి నిలబడితే కాళ్లు వణికాయి. తల ప్రక్కకు తిప్పుకొని గోడకానుకొని నిలబడింది. పానకంలో పుడకలా రాకుండా బయట కూర్చుని పత్రికాపఠనంలో పడ్డాడు గోపీ.

అర నిమిషం సేపు మౌనం.

పిలిపించి పలకరించకపోతే మళ్లీ కోపం వచ్చి వెళ్లిపోతాడేమోనని భయం. "కూర్చోండి" అంది. హోల్డాలుపై చతికిల పడ్డాడతను.

"ఎందుకు పిలిపించావు?" అతను మామూలుగా అడిగాడు.

ఒక్క నిమిషం ఆగి, "మీరు విడాకులు కావాలనే కోర్టు కెక్కారా?" అని అడిగింది బొటనవ్రేలితో నేలపై రాస్తూ.

"మనోవర్తి కావాలనే ప్లీడరు నోటీసిప్పించావా?" కొరడాదెబ్బలా తగిలిందామెకు. గతంలో అయితే ఆమె ఎంత నిమురుగా జవాబు చెప్పేదో కాని, అపరాధిని క్రుంగిపోతూ ఏం జవాబిస్తుంది?

"జరిగినదానికి నేనే బాధ్యురాలను. కాని, నా స్వాభిమానం రక్షిస్తాడనుకున్న మా నాన్నే నాకేదో ఉపకారం చేయబోయి నన్ని క్లిష్ట పరిస్థితుల్లో ఇరికించాడు. మీ డబ్బుతో కాఫీత్రాగటానికే అంగీకరించనిదాన్ని మనోవర్తి కావాలంటానా? ఇప్పటికే నలుగురూ అంటున్న మాటలతో నా హృదయం తూట్లు పడిపోయింది. ఇంకా కోర్టుకెక్కి నవ్వులపాలయ్యే దుర్గతి నాకక్కర్లేదు. నేనే ఓడిపోయాను. వ్యక్తిగత స్వాతంత్ర్యం పేరిట జీవితపు విలువలను పోగొట్టుకున్నాను. మీనుండి నేను కోరేది, కోరగలిగేది ప్రేమభిక్షేకాని మనోవర్తి కాదు. మీరు నానుండి ఏదికోరినా ఇవ్వటానికి సంసిద్ధురాల్ని. భర్తృతిరస్కృతురాలిని కోర్టులో అందరిముందూ అపరాధినిగా నిలబడే దుర్గతి నాకక్కర్లేదు. మీరే కోరుకున్న నాడు..." ఆపైన దుఃఖం పెల్లుబుకిరాగా గోడవైపు తిరిగి ఏడ్వసాగింది శశికళ.

రామం నీరైపోయాడు. చివాలున లేచి ఆమెను పొదివి పట్టుకున్నాడు. అతని హృదయం భారతావనికి హిమవత్పర్వతంలా అండ దొరికేసరికి ఆమె హృదయాన్ని ఆవరించుకున్న కారుమబ్బులకు చల్లని గాలి తగిలినట్లై మానస సరోవరము వంటి ఆమె నయనద్వయం నుంచి గంగా సింధు నదులు ప్రవహించాయి. ఆ కవోష్ణ బాష్ప ధారలకు అతని హృదయం తడిసి సస్యశ్యామలమైన వసంతోదయంలా ఉద్భాసించింది.

పది నిమిషాల వరకూ వాళ్లా అవస్థనుంచి తేరుకోలేదు. అతని ప్రేమాశ్రువు లామె వేణీభరంపై చినికి ఇంకిపోయాయి. చంద్ర దర్శనంతో వికసించిన కువలయంలా శశికళ ముఖంలో మల్లెలు విచ్చుకున్నాయి. చకోరి నృత్యంచేసింది. హృదయంలో కోయిల పంచమ రాగ మాలపించ సాగింది.

ఇప్పుడు క్షమాభిక్ష అడగటంలో శశికళ సందేహించలేదు. దురభిమానం మబ్బులా విడిపోయింది.


## క్యాలెండర్లు

నాణ్యమైన ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు మమ్ము సంప్రదించండి. క్యాలెండరు బొమ్మలను క్యాలెండరు మాన్యుఫ్యాక్చరర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక ధరలకు సప్లయి చేయుదుము. మంచి కమీషన్‌పై పనిచేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. వ్రాయండి :

**Ajanta Art Calendar Mfg. Co.,**
**P.B. 255, Madras-1.**
**or P.B. 962, Calcutta-1.**

SWASTIK.

## డాక్టరు కండి




హోమియోపతి పోస్టుద్వారా నేర్పి ఎం. డి. హెచ్. డిప్లమో ఇవ్వబడును. విశిష్టమైన వృత్తి. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయండి,

**HIND HOMOEOPATHIC COLLEGE (W.A.P.)**
**Sonepat (Delhi)**




ఆంధ్రప్రదేశ్ లోని
అన్ని జిల్లాల స్టాకిస్టులు కావలయును.



'టాయిలెట్'　　　　ఫోటో—ఎల్. ఎల్. రాజ్‌పాల్ (బొంబాయి)

"అర్థంలేని ఆవేశాలకు పోయి మనంతట మనమే ఈ ఎడబాటు కొని తెచ్చుకొన్నాము కాని, ఒకరిని క్షమించే అర్హత ఇందులో ఎవరికీలేదు. నువ్వు వెళ్ళాక ఎంత బాధపడ్డానో, నిన్ను రప్పించుకోవటానికి ఎన్ని ప్రయత్నాలు చేశానో ఆ భగవంతుడికి తెలుసు—మీ నాన్నకీ తెలుసులే!" అని నవ్వాడు రామం.

"మా నాన్నకా?" అని ఆశ్చర్యంగా అడిగింది శశి.

"అవును. మన్వొక్కదానివే మనోవ్యథ చెందావు కాని మేమంతా నాటక మాడుతూనే ఉన్నాము."

"నాటకమా?"

"ప్లీడరు నోటీసులు, కోర్టు గొడవలు—అంతా నాటకం! నీలో మార్పు తీసుకు రావాలని కొందరం కలిసి చేసిన..." అతని మాటలు పూర్తి కాకుండానే"... గూడుపుఠాణి! మా అక్కయ్య నిట్లా చేస్తారా క్రూరుల్లారా! హేండ్సప్..." అని బొమ్మ పిస్తోలు గురిపెట్టాడు గోపీ.

భార్యాభర్తల ముఖాలపై హాసచంద్రికలు ఉదయించాయి.

"ఇదేదో డ్రామా రిహార్సలనుకున్నాను. నిజం

## చినికి చినికి...

గానే నాటకమని తెలిస్తే టికెట్ సిస్టమ్ మీద అందరినీ ఆహ్వానించే వాడినిగా! మనలో మన మాట! బావగారూ! ఆ గడ్డంకూడా పెట్టుడు గడ్డం కాదుకదా!" అన్నాడు గోపీ నవ్వుతూ.

"ఏడిశావ్ వెధవాయ్!"

"ఒక్క లాగు లాగిచూడు అక్కయ్యా! ఇన్నాళ్ళ నుంచి నిన్ను వదిలిపెట్టినందుకు శిక్ష. పనిలో పని..."

"ఏమోయ్ గోపికాలోలా! మీ అక్కయ్య అన్నంతపనీ చేయుగలదు. వారం రోజుల్లో తిరుపతి ప్రయాణ ముందని చెప్పవోయ్!" ముగ్గురూ నవ్వుకున్నా రిల్లదిరిపోయేలా.

"అయితే, పార్కులో ఆ నాడు మీస్నేహితుడు కాబోలు పిలుస్తుంటే వెళ్ళిపోయారు. ఆ దంపతులది కూడా ఈ నాటకంలో ఒక భాగమేనా?" అని అడిగింది శశి గోముగా.

"సగం మాత్రం. పాపం, వాళ్ళ విడకాకుల విషయం తెలియదు. నువ్వు రోజూ పార్కుకి రావటం తెలిసే ఏర్పాటు చేశాను. విడాకులు గొడవకూడా కథ క్లైమాక్సు రావాలనే ఎత్తాను. దానితో..."

"... ది ఎండ్!"

"కాదు, కాదు. కాఫీకి విడాకు లిచ్చేసింది మా అక్కయ్య" అన్నాడు గోపీ.

ఇంతలో బయట రిక్షా గంటల చప్పుడయింది. గోపీ బయటకు పరుగెత్తాడు. శశికళ ప్రశ్నార్థకంగా చూసింది. రామం నవ్వి, "ఇదే మన ఇల్లు. మీనాన్న వెళ్ళింది ప్లీడర్ని కలవటానికి కాదు. ఆ ఇంటినుంచి సామాన్లు చేరవేయించటానికి. మరి క్రొత్త కాపురం కదూ! మాతనాధ్యాయ ప్రారంభః..." అని ఆమెను ముద్దు పెట్టుకోబోయాడు.

"అబ్బ! గడ్డం..." అంది శశి అడ్డుకొని.

"ఈ గడ్డాల రాయుళ్ళకోసమే కదా మేనక, తిలోత్తమలు తిప్పలు పడ్డారు!"

తేలిక పడిన హృదయాలతో జంటగా బయటకు వచ్చిన దంపతులను చూసి రిక్షాలోంచి దిగుతున్న సుబ్బారావు బుగ్గమీసాల చాటున చిన్నగా నవ్వుకున్నాడు. ★